ఓటింగ్‌కు దూరంగా వలస ఓటర్లు

లింగాల, మే 14 : మండలానికి చెందిన వలస ఓటర్లు పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఓటుహక్కును వినియోగించుకోలేకపోయారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆయా పార్టీల అభ్యర్థులు వలస ఓటర్లను తీసుకొచ్చి ఓట్లు వేయించారు. కానీ ఎంపీ ఎన్నికల్లో ఆయా పార్టీల అభ్యర్థులు వలస ఓటర్లపై దృష్టి పెట్టకపోవడంతో పోలింగ్ శాతం బాగా తగ్గిందని చెప్పవచ్చు. ఈ ఎన్నికల్లో మండలంలో బీజేపీ తమ ఓటు బ్యాంకును పెంచుకున్నట్లు పోలింగ్ సరళిని బట్టి తెలుస్తున్నది. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు చెందిన ఓటర్లు ఈ ఎన్నికల్లో బీజేపీ వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తుండగా.. యువ ఓటర్లు కేంద్రంలో ఏర్పడే సుస్థిర ప్రభుత్వానికి మద్దతు తెలిపినట్లు తెలుస్తోంది. వలసవెళ్లిన వారిలో కొందరు స్వచ్ఛందంగా వచ్చి వారికి నచ్చిన తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసి వెళ్లారు. కాగా ఆయా పార్టీల నాయకులు గెలుపు, ఓటములపై చర్చించుకుంటున్నారు. గ్రామాల్లో ఏ పార్టీకి ఎన్ని ఓట్లు వచ్చాయనే దానిపై ఆరా తీస్తున్నారు.

అభ్యర్థుల గెలుపుపై ఎవరి ధీమాలో వారు ఉన్నారు.

ఘనంగా భగీరథ మహర్షి జయంతి

కల్వకుర్తి, మే 14 : కల్వకుర్తి పట్టణంలో మంగళవారం బీసీ సబ్‌ప్లాన్ ఆధ్వర్యంలో మహర్షి భగీరథుని జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం భగీరథుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దివి నుంచి భువికి గంగాజలాన్ని తీసుకొచ్చేందుకు భగీరథ మహ ర్షి కఠోరమైన తపస్సు చేశాడని బీసీ సబ్‌ప్లా న్ అధ్యక్షుడు రాజేందర్, సదానందం గౌడ్ తెలిపారు. చిన్నారులు ధరించిన భగీరథు డు, శివుని వేషధారణతో చిన్నారులు ఆకట్టుకున్నారు.

కార్యక్రమంలో సగర సంఘం నాయకులు వివేకానంద స్వామి, చిరంజీవి, రాములు, భీమయ్య, యాదయ్య, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా కాజ్‌వే

తుర్కలపల్లి గ్రామం వద్ద ప్రమాదకరంగా మారిన కాజ్‌వే

కల్వకుర్తిరూరల్, మే 14 : కల్వకుర్తి మండలం తుర్కలపల్లి గ్రామ సమీపంలో పంజుగుల– తుర్కలపల్లి గ్రామాల నడుమ ఉన్న కాజ్‌వే ప్రమాదకరంగా మారింది. కాజ్‌వేకు ఒకవైపు పూర్తిగా పగుళ్లు వచ్చి కూలిపోవడంతో ప్రమాదకరంగా మారింది. కాజ్‌వేను నాసిరకంగా నిర్మించడం వల్ల కూలిందని గ్రామస్తులు చెబుతున్నారు. వర్షాకాలం రాకముందే కాజ్‌వే వద్ద మరమ్మతులు చేపట్టి వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఉపాధి కూలీలకు నీటి వసతి

కూలీలకు మంచినీటి వసతి కల్పిస్తున్న దృశ్యం

పెద్దకొత్తపల్లి, మే 14 : మండలంలోని మారెడుమాన్‌దిన్నెలో ఉపాధి హామీ కూలీలకు తాగునీటి వసతి కల్పించారు. వేసవి దృష్ట్యా ఇబ్బంది కలుగొద్దనే ఉద్దేశంతో సింగిల్‌విండో డైరెక్టర్ బాలూనాయక్ ఉపాధి కూలీలకు మంచినీటి సౌకర్యం కల్పించారు. కార్యక్రమంలో నాయకులు, కూలీలు పాల్గొన్నారు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.155 of 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS Br.Mahabubnagar. ... **Disputant**
And
Mohammad Sajid and others ... **Opponents**
To
NOTICE
1. Mohammad Sajid, S/o Mohammad Mahamood, aged 41 years, Occ: Business, R/o H.No.12-153/1, Ramnagar Colony, Opp: SPJ Junior College, Nagarkurnool (M&D)
2. V. Nagaraju, S/o V. Balamasaiah, aged 42 years, Occ: Business, R/o H.No.4-55/58, Harijanwada, Yedula, Nagarkurnool (M&D).
3. U. Shekar, S/o U.Balaswamy, aged 43 years, Occ: Business, R/o H.No.18-65/B, Sanjay Nagar, Nagarkurnool (M&D).
4. J. Venkatesh, S/o J. Bachanna, aged 41 years, Occ: Business, R/o H.No.24-5/1, Near Bus Depot, Nagarkurnool (M&D).
5. T. Raja, S/o T. Balaiah, aged 37 years, Occ: Business, R/o H.No.17-35, Srinagar Colony, Nagarkurnool (M&D).
6. J. Venu Gopal Reddy, S/o J.Srinivas Reddy, aged 52 years, Occ: Technical Officer Junior, O/o Executive Engineer PRLIS Division-03, Nagarkurnool (D), R/o Plot: 402, Prabhanagar, Vijaya Sri Recidency, Chaitanya puri, Saroonagar, Hydrabad Dist. ..**Opponents**

Claim for Recovery of Rs.12,65,167/- (Rupees, Twelve Lakhs Sixty Five Thousad One Hundred Sixty Seven Olny)

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **25-05-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.

"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

గెలుపుపై ఎవరి ధీమా వారిదే..

- రచ్చబండల వద్ద పోలింగ్ సరళిపై చర్చలు

అచ్చంపేట రూరల్, మే 14 : పార్లమెంట్ ఎన్నికలు ముగియడంతో మండల వ్యాప్తంగా గ్రామాలు, తండాల్లో ఓటింగ్ సరళిపై చర్చలు మొదలయ్యాయి. మంగళవారం ఆయా గ్రామాల కూడళ్లలో రచ్చబండల వద్ద చర్చలు ప్రారంభించారు. పోలింగ్ కేంద్రాల వారీగా బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు, నాయకులు తమ పార్టీకే అధిక ఓట్లు వస్తాయని.. తమ అభ్యర్థే ఎంపీగా విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాగా గెలుపెవరిదనేది తెలుసుకోవాలంటే జూన్ 4 వరకు నిరీక్షించాల్సిందే.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

RECRUITMENT
★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ఈవీఎంలను భద్రపర్చిన గోదాంను పరిశీలిస్తున్న అధికారులు

సీల్ వేయిస్తున్న జిల్లా రిటర్నింగ్ అధికారి, పరిశీలకులు

భద్రంగా ఈవీఎంలు

- స్ట్రాంగ్‌రూంకు సీల్ వేసిన అధికారులు

నాగర్‌కర్నూల్, మే 14 : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎంలను నెల్లికొండలోని మార్కెట్ యార్డులో భద్రపరిచారు. నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ సమక్షంలో అబ్జర్వర్ రుచేష్ జైవన్షీ సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లకు సీల్ చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉదయ్‌కుమార్ వెల్లడించారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూంలకు సీఆర్‌పీఎఫ్ సిబ్బంది నిరంతర మూడంచల పటిష్ట భద్రత ఉంటుందన్నారు. నాగర్‌కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా ఈవీఎంలను అభ్యర్థుల సమక్షంలో సీల్ వేసి పటిష్ట భద్రతను ఏర్పాటు చేశామన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులతో కలెక్టర్ మంగళవారం సమావేశమై పోలింగ్ ప్రక్రియపై స్క్రూట్నీ నిర్వహించారు. జనరల్ అబ్జర్వర్ అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పలు పోలింగ్ కేంద్రాల పీవో డైరీ, 17 సీ 17 ఫార్మాట్‌ను పరిశీలించి ఓటరు వివరాలను వెల్లడించారు. పోలింగ్ సజావుగా జరిగేందుకు సహకరించిన అభ్యర్థులు, ప్రజలకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్, సీతారామారావు, గద్వాల, వనపర్తి జిల్లాల అదనపు కలెక్టర్లు, గద్వాల, వనపర్తి కలెక్టర్లు, ఆర్డీవోలు, ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

స్ట్రాంగ్ రూం వద్ద పోలీసుల బందోబస్తు

నేడు ఆర్‌పీఎల్ ఫైనల్

వెల్దండ, మే 14 : మండలంలోని రాచూర్‌లో నిర్వహిస్తున్న రాచూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ జరగనున్నట్లు నిర్వాహకులు గోకమళ్ల రాజు, శ్రావణ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ మ్యాచ్‌కు రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ గౌడ్, మాజీ ఎంపీపీ పుట్టారాంరెడ్డి, హైజాక్, ఎంపీటీసీ వెంకటయ్య, మాజీ సర్పంచ్ పర్వతాలు, సింగిల్‌విండో డైరెక్టర్ రాఘవేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు తాండ్ర ఆశాదీప్‌రెడ్డి పాల్గొననున్నట్లు తెలిపారు.

పత్తి సాగుపై అవగాహన

మాట్లాడుతున్న కేవీకే కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి

బిజినేపల్లి, మే 14 : మండల పరిధిలోని పాలెం కృషి విజ్ఞాన కేంద్రంలో వానకాలంలో పత్తి సాగుపై మంగళవారం విత్తన సంస్థల అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేవీకే కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి పత్తి సాగులోని ముఖ్యమైన యాజమాన్య పద్ధతులను వారికి వివరించారు. పంటల సాగు, అవరోధాలను వివరించారు. రాబోయే వానకాలానికి తగినన్ని విత్తనాలను అందుబాటులో ఉంచుతామని తెలిపారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

కల్వకుర్తిలో 72.51 శాతం పోలింగ్

కల్వకుర్తి, మే 14 : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నిర్వహించిన ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గంలో భారీ ఎత్తున పోలింగ్ నమోదైంది. కల్వకుర్తి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 271 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఓటర్ల విషయానికి వస్తే మొత్తం ఓటర్లు 2,44,405 ఉన్నారు. ఇందులో పురుషులు 1,23,434, మహిళలు 1,20,970, ఇతరులు 1 ఉన్నారు. పోలింగ్ నమోదు విషయానికి వస్తే పురుషులు 90,995, మహిళలు 86,230 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తంగా 1,77,226 మంది ఓటు వేశారు. పోలింగ్ శాతం 72,51 శాతంగా నమోదైంది. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సెగ్మెంట్‌లో పోలింగ్ శాతంలో మూడో స్థానంలో నిలిచింది. గద్వాల 74.93 శాతంతో మొదటి స్థానం, అలంపూర్ 74,06 శాతంతో రెండో స్థానంలో నిలిచింది.

విజయం బీఆర్ఎస్‌దే

వంగూరు, మే 14 : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం బీఆర్ఎస్‌దేనని కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు సురేందర్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. అధికార కాంగ్రెస్, బీజేపీలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలకు పాల్పడినా ఓటర్లు మాత్రం బీఆర్ఎస్ పార్టీ వైపే మొగ్గుచూపారని పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో స్థానికుడైన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గెలిస్తేనే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందనే ఆలోచనతోపాటు మాజీ సీఎం కేసీఆర్ పాలనను గుర్తించిన ప్రజలు కాంగ్రెస్, బీజేపీలను కాదని బీఆర్ఎస్‌కు పట్టం కట్టబోతున్నారని పేర్కొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నాగర్‌కర్నూల్, మే 14 : క్రీడాశిక్షణ కోర్సులకు నిర్వహించే ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సీతారాం మంగళవారం ప్రకటనలో తెలిపారు. యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో లక్ష్మీబాయి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్(గ్వాలియర్)లో పీజీ(పీజీడీఎస్‌సీ), డిప్లొమా స్పోర్ట్స్ కోర్సు కోచింగ్ (డీఎస్‌సీ), ఇతర కోర్సుల్లో ప్రవేశానికి జూన్ 20వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని, 25న పరీక్ష ఉంటుందన్నారు.

'చర్యలు తీసుకోవాలి'

కొల్లాపూర్ రూరల్, మే 14 : పెద్దకొత్తపల్లి మండలం చిన్నకారుపాములలో సోమవారం పోలింగ్ స్టేషన్ పరిధిలో బీజేపీ కార్యకర్తలపై దాడి చేసిన నాయినోనిపల్లి మైసమ్మ ఆలయ చైర్మన్ శ్రీనివాస్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలోనూ ఎన్నికల సమయంలో విపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలపై శ్రీనివాస్ భౌతిక దాడులకు పాల్పడినా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదన్నారు. ఉద్దేశపూర్వకంగానే బీజేపీ కార్యకర్తలపై దాడులు చేశారని, వెంటనే అతడిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను డిమాండ్ చేశారు.

దుర్గారెడ్డి నియామకంపై హర్షం

దుర్గారెడ్డి

చారకొండ, మే 14 : టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా మండలంలోని సిరుసనగండ్ల గ్రామానికి చెందిన నారాయణ్ దుర్గారెడ్డిని నియమించడంపై మంగళవారం నాయకులు సందీప్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, దిలీప్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తనకు రాష్ట్ర కోఆర్డినేటర్‌గా నియమించిన సీఎం రేవంత్‌రెడ్డి, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాస్కీగౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు.

నిందితునికి పదేళ్లు జైలుశిక్ష

నారాయణపేట, మే 14: వ్యక్తి మృతికి కారణమైన నిందితునికి పదేండ్ల జైలుశిక్ష, రూ.10 వేల జరిమానా విధిస్తూ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ తీర్పునిచ్చారు. ఆ వివరాలు.. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌతమ్ నగర్‌కు చెందిన హనుమంతు 2019లో ఫిబ్రవరి 26న తన బంధువులతో కలిసి నారాయణపేట మండలంలోని లింగంపల్లి జాతరకు వచ్చాడు. ఈ సందర్భంగా విందులో పాల్గొన్న హనుమంతు, గతంలో మర్ల శ్రీను అనే వ్యక్తికి ఇచ్చిన డబ్బులను తిరిగి ఇవ్వాలని అడిగాడు. ఈ క్రమంలోనే ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో మర్లశ్రీను, హనుమంతు ఛాతిపై రెండు, మూడుసార్లు గట్టిగా కొట్టాడు. అనంతరం అదేరోజు రాత్రి హనుమంతు హైదరాబాద్‌లోని తన ఇంటికి వెళ్లిపోయాడు. చాతిలో నొప్పిగా ఉందని భార్య లక్ష్మితో చెప్పాడు. మరుసటి రోజు నొప్పి ఎక్కువకావడంతో అతన్ని భార్య అపోలో హాస్పిటల్‌కు తీసుకెళ్లగా అప్పటికే హనుమంతు మృతి చెందాడని వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై భార్య లక్ష్మి బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఘటన పేట మండల పరిధిలో జరిగిందని కేసును ఇక్కడికి బదిలీ చేశారు. అప్పటి ఎస్సై శ్రీనివాస్ కేసు నమోదు చేయగా, సీఐ సంపత్‌కుమార్ చార్జిషీట్ దాఖలు చేశారు. ప్రస్తుత ఎస్సై వెంకటేశ్వర్లు, సీఐ శివశంకర్ ఆదేశాల మేరకు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మురళీకృష్ణ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప మంగళవారం కోర్టులో వాదనలు వినిపించారు. సాక్షుల వాదనలు విన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి, మర్ల శ్రీనుకు పదేండ్ల కారాగార శిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తూ తీర్పు నిచ్చారు. ఈ కేసులోను పారదర్శకంగా విచారణ చేపట్టిన పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లను, కోర్టు డ్యూటీ అధికారులు బాలకృష్ణ, విజయ్ కుమార్, అబ్దుల్, ఎండీ మీర్జాను ఎస్పీ యోగేశ్ గౌతమ్ అభినందించారు. త్వరలో వారికి రివార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత

పెద్దకొత్తపల్లి : ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

పెద్దకొత్తపల్లి/వెల్దండ, మే 14 : మండలంలోని మారెడుమాన్‌దిన్నె గ్రామానికి చెందిన రాములు కుటుంబానికి మంగళవారం ఆర్థికసాయం అందజేశారు. ఇటీవల రాములు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నాయకులు చంద్రయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ బాలూనాయక్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేలు అందజేశారు. అదేవిధంగా వెల్దండ మండలంలోని అజిలాపూర్‌లో బండ లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలిసి బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకుడు సిద్ధగోని రమేశ్‌గౌడ్ సమకూర్చిన రూ.3వేలు నగదును మాజీ గ్రామాధ్యక్షుడు బుడ్డ రాములు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. పరామర్శించిన వారిలో నాయకులు ఆర్కెగౌడ్, కుమార్, వెంకటయ్యగౌడ్, మల్లయ్య, రాములు, శేఖర్, జంగయ్య, బీర య్య, సత్తయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటస్వామిగౌడ్, అమూల్‌నాయక్ ఉన్నారు.

నిధులు ఫుల్.. పనులు నిల్

- అసంపూర్తిగా నాగులపల్లి-ముత్తిరెడ్డిపల్లి బ్రిడ్జి
- రూ.2.10కోట్లు విడుదల చేసిన బీఆర్ఎస్ సర్కారు
- పిల్లర్లు వేసి వదిలేసిన కాంట్రాక్టర్
- వాగు దాటేందుకు అవస్థలు పడుతున్న రైతులు
- వేసవి ముగియకముందే పూర్తి చేయాలంటున్న అన్నదాతలు

వాగుపై అసంపూర్తిగా వంతెన నిర్మాణం పనులు

కోడేరు, మే 14 : వాగుపై వంతెన నిర్మాణానికి నిధులు మంజూరై ఏడాది కావస్తున్నా పనులు పూర్తికాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలపరిధిలోని నాగులపల్లి–ముత్తిరెడ్డిపల్లి మధ్యనున్న వాగుపై వంతెన నిర్మాణానికి గత ప్రభుత్వం రూ.2.10కోట్లు మంజూరు చేసింది. ఆ నిధులతో పనులు చేపట్టిన కాంట్రాక్టర్ వాగుకు అడ్డంగా పిల్లర్లు వేసి వదిలేశారు. పనులు పూర్తి కాకపోవడంతో వాగు దాటడానికి రైతులు నానా అవస్థలు పడుతున్నారు. నాగులపల్లి రైతు లు తమ పొలాలకు వెళ్లాలంటే ఈ వాగును దాటాల్సిందే. అయితే ఏడాది కాలంగా పనులు పూర్తి చేయకపోవడంతో వచ్చే వానకాలంలో కూడా ఇబ్బందులు తప్పేటట్లు లేవని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వంతెన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీరాజ్ ఏఈ కృష్ణను వివరణ కోరగా త్వరగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించామన్నారు.

వర్షాలు పడితే ఇబ్బందే..

జూన్‌లో వర్షాలు పడితే పనులు పూర్తి చేయటానికి ఇబ్బందవుతుంది. సంబంధిత శాఖ అధికారులు చొరవ తీసుకొని ఆగిపోయిన పనులను మొదలు పెట్టించాలి. వాగుపై పిల్లర్లు వేసి వదిలేశారు. వానొస్తే వరద ఉధృతికి వాగు పొంగుతుంది. పొలాలకు వెళ్లటానికి ఇబ్బందులు తప్పవు. అధికారులు వెంటనే స్పందించి పనులను పునరుద్ధరించాలి.

- అంజన్‌గౌడ్, మాజీ సర్పంచ్, ముత్తిరెడ్డిపల్లి

ఆటోబోల్తా : మహిళ దుర్మరణం

- 13 మందికి గాయాలు

చారకొండ, మే 14 : మిరపతోట ఏరడానికి ఆటోలో కూలీకి వెళ్లి తిరిగి వస్తుండగా అదుపుతప్పి ఆటో బోల్తాపడి ఓ మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని సిరుసనగండ్ల సమీపంలో మంగళవారం చోటు చేసుకున్నది. ఎస్సై రాజశేఖర్ కథనం మేరకు నల్లగొండ జిల్లా డిండి మండలంలోని రుద్రాయిగూడెం గ్రామానికి చెందిన 14 మంది మహిళా కూలీలు మండలంలోని శాంతిగూడెంలో ఓరైతు వద్ద మిరపతోట ఏరడానికి అదే గ్రామానికి చెందిన చందు ఆటోలో వచ్చారు. కూలీ పని ముగించుకొని తిరిగి ఇంటికి వెళ్తుండగా సిరుసనగండ్ల మూలమలుపు వద్ద అదుపుతప్పి ఆటోబోల్తా పడింది. దీంతో ఆరెకంటి వెంకటమ్మ (54) తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. ఎనిమిది మంది స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఐదుగురికి తీవ్ర గాయాలు కావడంతో 108 అంబులెన్స్‌లో కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఆమె మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి దవాఖానకు తరలించారు. మృతురాలికి భర్త కృష్ణయ్యతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

బస్సు, బైక్ ఢీ

బిజినేపల్లి, మే 14 : రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలైన ఘటన బిజినేపల్లిలో చోటు చేసుకున్నది. స్థానికుల కథనం మేరకు.. వెల్గొండ తండాకు చెందిన సక్రూనాయక్, దేవీ దంపతులు తమ కుమారుడు సందీప్‌తో కలిసి బైక్‌పై మంగళవారం బిజినేపల్లికి వచ్చారు. కాగా బస్టాండ్ సమీపంలో నాగర్‌కర్నూల్ నుంచి మహబూబ్‌నగర్‌కు వెళ్తున్న బస్సు వీరి బైక్‌ను ఢీకొట్టినట్లు తెలిపారు. దీంతో సందీప్, దేవీలకు గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు అంబులెన్స్ అక్కడికి చేరుకొని వారిని జిల్లా దవాఖానకు తరలించారు.

చారకొండ : బోల్తాపడిన ఆటో